




# మనం

## మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

శనివారం | 1 | నవంబర్ | 2025 | పేజీలు 7 | www.manamepaper.com


# పత్తి రైతుల కోసమే కొనుగోలు కేంద్రం

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**రైతుల ప్రయోజనాలను కాపాడాలని అధికారులకు సూచన**

2లో..



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మేలసంగం లోని కాటన్ మిల్ లో కార్పొరేషన్ అఫ్ ఇండియా (సిసిఐ) అద్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సీసీఐ ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు .



# విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి

**కలెక్టర్ ప్రావీణ్య**

**పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**కంకోల్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ**

సంగారెడ్డి అక్టోబర్ 31 మనం న్యూస్ ప్రతినిధి : ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం. మునిపల్లి మండలం ,కంకల్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్

- మిగతా 2లో..

# గీతంలో ఉత్సహాభరితంగా హాలోవీన్ వేడుక



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు మరో వినూత్న కార్యక్రమానికి వేదికైంది. గీతం క్యాంపస్ లైఫ్ లోని విద్యార్థి విభాగాలు- వాస్ట్రోనోవా, అనిమే మాంగా, జీ-స్టూడియో, అర్కా (ఏఆర్ సీప)లు సంయుక్తంగా శుక్రవారం ప్రాంగణంలో కళ, ఫ్యాషన్, సంగీతం, మిస్టరీలను మిళితం చేసిన ఒక ప్రత్యేకమైన హాలోవీన్ వేడుక 'షాడోస్ అండ్ సిల్హౌట్స్'ను ఉత్సాహభరింతంగా నిర్వహించాయి.

2లో..

# గజ్వేల్ చేపల మార్కెట్ నిర్మాణానికి ఐదు కోట్లు

**పటాన్ చెరు-సంగారెడ్డి మధ్య హెూల్ సేల్ ఫిష్ మార్కెట్ కోసం రూ.కోటి నిధులకు వినతి**

**ఎంపీ రఘునందన్ రావు ఇంటికి కేంద్ర మంత్రి ఎస్.పి సింగ్ బఘేల్**

**కేంద్ర మంత్రితో రఘునందన్ రావు లంచ్ మీటింగ్**

2లో..

కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, పంచాయితీ రాజ్ శాఖ సహాయ మంత్రిఎస్.పీ సింగ్ బఘేల్ తో మెదక్ ఎంపీ రఘునందన్ రావు భేటీ అయ్యారు.హైదరాబాద్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి ఎస్.పి బఘేల్ శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆహ్వానం మేరకు నగరంలోని ఆయన నివాసానికి విచ్చేశారు.



# పత్తి రైతుల కోసమే కొనుగోలు కేంద్రం

సంగారెడ్డి అక్టోబర్ 31 మనం న్యూస్ ప్రతినిధి : రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పి) ను కల్పించాలని సీసీఐ అధికారులను మంత్రి కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా సదాశివ పేట, రాయికోడ్, నారాయణ ఖేడ్, జోగిపేట, వాట్పల్లి మండలాల పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తి రైతులు కనీస మద్దతు ధర (ఎంఎస్పి) కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోన్ చేసుకోవాలని సీసీఐ అధికారులు కోరారు. గత వర్షాకాలం (2024-25) లో 3 లక్షల 80 వేల క్వింటాల్ల పత్తిని కోనుగోలు చేసి రైతులకు 280 కోట్ల రూపాయలను చెల్లించామని సీసీఐ అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహా వివరించారు. పత్తి రైతుల




ప్రయోజనాలను కాపాడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా రైతులకు జొన్న విత్తనాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ వరుణ్ , జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# గజ్వేల్ చేపల మార్కెట్ నిర్మాణానికి ఐదు కోట్లు

రామచంద్రపురం, అక్టోబర్ 31(మనం న్యూస్) : ఎంపీ స్వగృహంలో భోజనానికి విచ్చేసిన కేంద్ర మంత్రితో ఎంపీ రఘునందన్ రావు మత్స్య శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గజ్వేల్ పట్టణంలో చేపల మార్కెట్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఐదు కోట్ల రూపాయలు కేటాయించాలని, సంగారెడ్డి నుంచి పటాన్ చెరు మధ్యలో హెూల్ సేల్‌హోఫిష్ మార్కెట్ కోసం కోటి రూపాయల నిధులు కేటాయించాలని కేంద్రమంత్రిని కోరారు. ఈ మేరకు ఎంపీ రఘునందన్ రావు కేంద్ర మంత్రి బఘెల్ కు వినతి పత్రాలను అందజేశారు. తన విన్నపాన్ని కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘెల్ సానుకూలంగా స్పందించినట్టు ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.



# గీతంలో ఉత్సహభరితంగా హలోవీన్ వేడుక

రామచంద్రపురం, అక్టోబర్ 31(మనం న్యూస్) : ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయాన్ని ఊహ, వినోదాల మేలు కలయికగా నిలిచింది. విద్యార్థులు తమ సృజనాత్మకతను ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా ప్రదర్శించారు. థ్రిల్లింగ్ మర్డర్ మిస్టరీ, మనస్సును కదిలించే ఎస్కేప్ రూమ్ సవాళ్లు, ప్రతి ఒక్కరినీ ఉర్రూతలూగించే ఉల్లాసమైన డీజే కార్యక్రమం, ప్రాంగణాన్ని మినీ కామిక్-కాన్ గా మార్చిన అద్భుతమైన కాస్ ప్లే కవాతుల మేళవింపుగా దీనిని రూపొందించారు. పండుగ స్ఫూర్తికి అదనంగా ఒరిగామి కార్యశాల, కళ్ళు మిరిమిట్లుగొలిపేలా సాగిన ర్యాంప్-వాక్, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ స్నేహితులతో జట్టు కట్టడం, కొత్త అనుభవాలను అన్వేషించడం,



చిరస్మరణీయ క్షణాలను మధుర జ్ఞాపకాలుగా మలచుకోవడంతో ప్రాంగణంలోని ప్రతి మూల సందడిగా మారింది. గీతం విద్యార్థి జీవితంలోని నిజమైన స్ఫూర్తితో పాటు సమ్మిళిత, సృజనాత్మక వ్యక్తీకరణతో నిండిన ఉత్సాహం, స్నేహాలను ప్రతిబింబించాయి. ఈ యేడాది అత్యంత ఉత్తేజకరమైన, చిరస్మరణీయమైన వేడుకలలో ఒకటిగా ఇది నిలిచిపోయిందని అందులో పాల్గొన్న విద్యార్థులు పలువురు అభిప్రాయపడ్డారు. గీతం కళాత్మక ప్రతిభను, యువతలో ఆనందాన్ని ఎలా పెంచుతుందో అందంగా చూపింది. మొత్తంగా ఈ వేడుక ప్రాంగణమంతటా ఉత్సాహభరితమైన ప్రకంపనలతో నిండిపోయేలా చేసింది.





## విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి

హాజరు నమోదు విధానాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం పెంచి, శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. మనబడి కార్యక్రమంలో నిర్మించిన మధ్యాహ్న భోజన పథకం, షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల వాతావరణం బాగుందని ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజన అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ /మండల ప్రత్యేక అధికారి రామాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

### ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో గేట్ మీటింగ్

మనం న్యూస్ వట్పల్లి అక్టోబర్ 31 : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వట్పల్లి మండలం ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో విద్యార్థులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వట్పల్లి మండల్ కన్వీనర్ సాయి కృష్ణ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. అప్పులు తెచ్చి మేము విద్యాసంస్థలను నడపలేమని పరీక్షలు బాయ్కాట్ చేస్తున్నాయని, మరోపక్క విద్యార్థుల నుంచి పెండింగ్ ఫీజులను బలవంతగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి స్పందన లేకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా వ్యవహరించిన కారణంగానే విద్యార్థుల ఆగ్రహానికి గురై గద్దె దించాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజలు కూడా విద్యా వ్యతిరేక ప్రభుత్వాన్ని అరికట్టి మీకు పగ్గాలు అప్పగించారనే విషయాన్ని గుర్తుంచుకొని విద్యార్థుల పట్ల వారి యొక్క భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యం వీడి ప్రస్తుతం రాష్ట్రంలో 15 లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పైచదువులకు పోవాలంటే సర్టిఫికెట్ల కోసం కళాశాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కొన్ని కళాశాలలు కూడా విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులను వసూళ్లు చేయడం జరుగుతుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల చేయాలని డిమాండ్ చేసారు. లేని యెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున రాస్తారోకో, మంత్రుల ఆఫీస్, ముట్టడి దిష్టిబొమ్మ దగనం, లాంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగమేష్, కిషోర్, సతీష్ కుమార్, సత్యనారాయణ , కార్తీక్, ముక్తానంద్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



జహీరాబాద్ అక్టోబరు 31 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు 65వ నెంబరు జాతీయ రహదారి పక్కన గల ఇందిరా గాంధీ విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆమెకు మద్దతుగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పలు నినాదాలు చేశారు. స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ 41వ వర్ధంతిని పురస్కరించుకొని జహీరాబాద్ లో గల స్వర్గీయ ఇందిరా (ప్రియదర్శిని) గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, నివాళులు అర్పించారు. జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ కౌన్సిలరు పి. రాములు నేత కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ భారతదేశ నిరుపేదలైన అట్టడుగు వర్గాల మనసును దోచిన మహనీయురాలని కొనియాడారు. గరీబి హటావో నినాదంతో తను భారత ప్రధానిగా ఉన్న రోజుల్లో సీలింగ్ యాక్టును తీసుకువచ్చి, భారతదేశంలో ఉన్న నిరుపేదలకు భూ పంపిణీ చేసిన ఘనత భారత మాజీ ప్రధానిస్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ గారిదని దీని మూలంగా దేశంలో ఉన్న నిరుపేదలంతా కూడా స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ వెనకాల అనేక రోజులపాటు తను బతికున్నంత కాలం భారతదేశ పేద ప్రజలు తనకు పట్టం కడుతూ అఖండ విజయాన్ని చేకూర్చి భారతదేశ ప్రధానిగా అనేకసార్లు నిలబెట్టిన ఘనత భారతీయ నిరుపేదలదని ఆయన గుర్తు చేశారు. ఆ మహనీయురాలికి నివాళులు అర్పించడం తమ భాగ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెసు పార్టీ పట్టణ అధ్యక్షులు కండెం నర్సిములు, జహీరాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజ మియా, జహీరాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మోతిరాం రాథోడ్, రాజశేఖర్ కే.సుజాత, మొహమ్మద్ జహాంగీర్ ఖురేషి, రాజశేఖర్, మొహమ్మద్ యూనుస్, కాశీనాథ్, మొహమ్మద్ మోయిస్, మొహమ్మద్ అక్రమ్ మౌజన్ గౌస్, కాశీనాథ్, పుణ్యమ్మ, మొహమ్మద్ ఇనాయత్ అలీ, మొహమ్మద్ జమీల్,ప్యార్ల నగేష్, మొహమ్మద్ అజీమ్, జగదీష్ గుప్తా,జె. మాధవరెడ్డి, హనుమంత్ రెడ్డి, మొహమ్మద్ అయూబ్, మొహమ్మద్ ఉస్మాన్, మొహమ్మద్ నయీమ్, మొహమ్మద్ ఇస్మాయిల్ మొహమ్మద్ ఖాన్, నాయకులు పాల్గొని, సభను విజయవంతం చేసినారు.



# హరీష్ రావుకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరామర్శ

రామచంద్రపురం, అక్టోబర్ 31(మనం న్యూస్) : మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిహూ పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించిన విషయం విధితమే. శుక్రవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి కోకాపేటలోని హరీష్ రావు నివాసానికి వెళ్లారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం హరీష్ రావును ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాండు, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఐక్యత దినోత్సవం 'రన్ ఫర్ యూనిటీ'




మనం న్యూస్ వట్పల్లి అక్టోబర్ 31 : జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని వట్పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం స్థానిక ఎస్ ఐ లవ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 2కే రన్ లో స్థానిక యువత, నాయకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 300 మంది పాల్గొన్న ఈ పరుగు కార్యక్రమాన్ని ఎస్ ఐ లవ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ హెచ్ పి పెట్రోల్ పంపు నుండి ప్రారంభమై శివాజీ చౌక్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ధన-మాన-ప్రాణ రక్షణ కోసం పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, యువత, అధికారులు, పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, నాయకులు శివాజీ, అశోక్ గౌడ్, వెంకట్ రావు పాటిల్, దిగంబర్ రావు, హాబీబ్ వొద్దీన్, మధు, శేఖర్ పటేల్, స్టీఫెన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబరు 2న నగర సంకీర్తన



జహీరాబాద్ అక్టోబరు 31 మనం న్యూస్: జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 2వ తేదిన ఆదివారం ఉదయం 6 గంటలకు స్థానిక స్వర్ణకారుల మార్కెటులోని హనుమాన్ మందిరం ప్రాంగణంలో 179వ నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మొదట హరేకృష్ణ మహామంత్ర జపంతో కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలు, కార్తీక మాసంలో ప్రతిరోజూ సాయంత్రం జరిగే దామోదర దీప హారతిలో పాల్గొనలేని వారికి దామోదర దీపారాధన, తులసి హారతి సౌకర్యం కల్పించనున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ ద్వారా సత్సంగ ప్రవచనం, నరసింహ ఆరతి ఉంటాయన్నారు. భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో సంకీర్తన కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అదే రోజు సాయంత్రం దామోదర హారతి, తులసి పూజ, తదనంతరం భక్తులకు ప్రసాదం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో అదే రోజు ఉదయం 7 గంటలకు గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో 144వ పల్లె సంకీర్తన జరుగుతుందని వివరించారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా సంకీర్తన చేస్తూ కృష్ణ కీర్తనలు, సత్సంగం, ఇత్యాది కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

## ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు

మనం న్యూస్ వట్పల్లి అక్టోబర్ 31 :- పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని డాక్టర్ ఆదిత్య వర్మ అన్నారు. శుక్రవారం వట్పల్లి మండలంలోని మెడికుంద గ్రామంలో చేపట్టిన ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు రైతులకు ఆర్థికంగా నష్టం చేసే వ్యాధులలో ముఖ్యమైన వ్యాధి గాలికుంటు వ్యాధి అన్నారు. ఈ వ్యాధి వస్తే చూడి పశువులకు అబార్షన్ అయ్యే అవకాశం ఉందని, పాడి పశువులు అధిక జ్వరంతో బాధపడుతూ, ఎద్దులు దుక్కి దున్నే సామర్థ్యాన్ని కోల్పోతాయన్నారు. ఈ వ్యాధి నివారణ టీకాలతో పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాడిరైతులు పశువులకు వచ్చే రోగలపై ఎప్పటికప్పుడు పశువైద్యశాల లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య సిబ్బంది జయరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రూ. 10లక్షల విలువైన హషీష్ ఆయిల్ పట్టివేత

**విశాఖ ఏజెన్సీ నుంచి హైదరాబాద్ కు తరలింపు**

**సంగారెడ్డి శంకరపల్లి కంది ప్రాంతంలో పట్టివేత**

**నిందితుడిపై గతంలో భారీగా కేసులు**




సంగారెడ్డి అక్టోబర్ 31 మనం న్యూస్ ప్రతినిధి : విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి నుంచి తయారు చేయబడిన రూ. 10 లక్షల విలువ చేసే 964 గ్రాముల హాషీష్ అయిల్ అక్రమంగాహైదరాబాద్‌కు తరలిస్తున్న సమయంలో శుక్రవారం సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెట్ టీమ్ పట్టుకున్నారు. గంజాయి, డ్రగ్స్, హాషీష్ అయిల్ లాంటి మాదక ద్రవ్వాలను రవాణ చేస్తున్న పలుమార్లు ఎక్సైజ్, పోలీసులకు పట్టుబడిన ఘటనలు హైదరాబాద్ కాటేదాన్ బృందవన్‌కాలనీకి చెందిన అనిల్ కుమార్ యాదవ్‌పై ఉన్నాయి. ఈ కేసుల్లో నిందితుడిగా ఉన్న అనిల్ కుమార్ మళ్లీ విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు రవాణ చేస్తున్న అనిల్ కుమార్‌ను సంగారెడ్డి ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్ పట్టుకున్నారని మెదక్ డిప్యూటి కమిషనర్ జె. హరికిషన్ తెలిపారు. విశాఖ ఏజెన్సీ నుంచి హాషీష్ అయిల్ హైదరాబాద్‌కు రవాణ అవుతుందనే పక్కా సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ మెదక్ టీమ్ అక్షయ పౌండేషన్ కంది ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. కంది నుంచి శంకర్‌పల్లికి వెళ్లె రహదారిలో తనిఖీల్లో హాషీష్ అయిల్‌ను పట్టుకున్నారు. నిందితుడిని కూడ అరెస్టు చేశారు. ఆతడి వద్ద ఉన్న రూ. 10 లక్షల విలువ చేసే హాషీష్ అయిల్‌ను స్వాధీనం చేసుకొని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. హాషీష్ అయిల్‌ను పట్టుకున్న కేసును ఏఈఎస్ కే. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు గాంధీ నాయక్, వీణారెడ్డి, చంద్రశేఖర్, ఎస్సైలు అనిల్ కుమార్, యాదయ్య, దీలిఫ్ కుమార్, కాని స్టేబుళ్లు అలీం, అహ్మతుల్లా ఖరీం, రామరావు నాయక్, మోహన్, ఉమారాణి, వివేక్, సయ్యద్ మూజామిల్‌లు పట్టుకున్నారు. టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం అభినందించారు.




# రన్ ఫర్ యూనిటీ.. పటాన్ చెరులో 2కే రన్

## - ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం, అక్టోబర్ 31(మనం న్యూస్): భారతదేశ మొదటి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటుచేసిన2 కి.మీ. రన్ ను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఐక్యతకు ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్యానంతరం అనేక దేశీయ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన మహెూన్నత వ్యక్తి పటేల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, వివిధ సంఘాల అధ్యక్షులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పట్టణ పుర ప్రముఖులు, విద్యార్థులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళలకు సేంద్రియసాగు శిక్షణ సర్టిఫికెట్లు అందజేత



ఝరాసంగం మనం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 31 : సేంద్రియ పద్ధతిలో పంటల సాగుతోనే భవిష్యత్తుకు భద్రత ఉంటుందని ప్రాచీన పంటల సాగు ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. ఝరాసంగం మండలంలోని బిడెకన్నె గ్రామంలో అరణ్య అగ్రికల్చరల్ ఆల్టర్నేటివ్స్%-%లీడ్ నేచురల్ ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృషి సఖి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలంగా, ఆరోగ్యానికి మేలు చేసే పంటల కోసం సేంద్రియ సాగు అత్యంత అవసరం అన్నారు. మన తాతలు సాగు చేసిన సాంప్రదాయ పంటలను తిరిగి అభివృద్ధి చేసేందుకు కృషి సఖి మహిళలు ముందుండాలి అని పేర్కొన్నారు. ఈనెల 27 నుండి 31 వరకు ఐదు రోజులపాటు జరిగిన ఈ శిక్షణలో నారాయ-ణఖేడ్, రాయకోడ్, జహీరాబాద్ డివిజన్లకు చెందిన మొత్తం 15 మండలాల కృషి సఖి మహిళలు శిక్షణలో పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, విత్తన పరిరక్షణ, స్థానిక జీవావరణానికి అనుగుణమైన పంటల సాగు వంటి అంశాలపై నిపుణులు కృషి సఖి మహిళలకు అవగాహన కల్పించారు. చివరి రోజున శిక్షణ పూర్తి చేసుకున్న కృషి సఖి మహిళలకు కలెక్టర్ ప్రావీణ్య సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి, వ్యవసాయ అధికారి ప్రేమలత, జహీరాబాద్, ఆర్‌డిఓ దేవుజా,సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, స్థానిక తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మంజుల, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, అరణ్య సీఈఓ పద్మ, LNFI నోడల్ ఆఫీసర్ స్నేహా, వివిధ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# బొల్లారంలో రన్ ఫర్ యూనిటీ

ఐ డి ఎ బొల్లారం, అక్టోబర్, 31,(మనం న్యూస్) : భారత ఉక్కుమనిషి, దేశం మొదటి ఉపప్రధాని శ్రీ సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏకతా దివస్ లో భాగంగా శుక్రవారం ఉదయం 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం బొల్లారం పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి నేతృత్వంలో ఖాజిపల్లి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ నుండి 2 కిలోమీటర్ల మేరకు రన్ నిర్వహించారు. సామాజిక ఐక్యత, జాతీయ ఏకతా ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, స్థానిక ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరా గాంధీకి నివాళి

ఐడిఎ బొల్లారం, అక్టోబర్ 31 (మనం న్యూస్) : భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను బొల్లారంలో ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానిక బాలాజీ నగర్ కాలనీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ అని ఈ సందర్బంగా కొనియాడారు. ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదోడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానిగా భాద్యతలు స్వీకరించినా మహిళా ఇందిరాగాంధి అని గుర్తు చేసారు. ఇందిరాగాంధీ ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మమైన మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. భారతదేశ ప్రధానిమంత్రిగా రెండుసార్లు భాద్యతలు చేపట్టారని అన్నారు. ఆమె బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, రాంప్రసాద్, రఘు, శ్రీహరి, రమేష్, రతలు, సతీష్, సందీప్ రెడ్డి, ప్రభు, సమీర్, చెందనం, కుందనం, రాజు, రమణ, శివ రెడ్డి, భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భూములు పంచిన ఘనత ఇందిరాగాంధీది

### ప్రజలకు బ్యాంకు లను చేరువచేసిన నాయకురాలు

### దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరాగాంధీ

### ఇందిరాగాంధీ 42వ వర్ధంతి పురస్కరించుకొని నివాళు లర్పించిన జగ్గారెడ్డి



సంగారెడ్డి అక్టోబర్ 31 మనం న్యూస్ ప్రతినిధి. మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ 42వ. వర్ధంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తెచ్చి దేశంలోని భూమిలేని పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర ఇందిరాగాంధీని ఆయన పేర్కొన్నారు. బ్య రైతులకు పేదలకు బ్యాంకులను చేరువుగా చేసింది ఇందిరా గాంధీ అని బ్యాంకులను జాతీయం చేసి జాతి ఆస్తులుగా మార్చిందని బ్యాంకులను జాతీయ చేయడం వల్ల నే గ్రామీణ స్థాయి బ్యాంకుల సేవలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు . ఇంటి స్థలం లేని పేదలకు ఇందిరమ్మ జాగలుగా ఇచ్చిన విషయాన్ని ఇప్పటికీ దేశ ప్రజలు గుర్తు చేసుకుంటారని ఆయన అన్నారు. దేశం కోసం బలైపోతానని తెలిసి కఠిన నిర్ణయాలు తీసుకున్న ధైర్యవంతురాలు ఇందిరాగాంధీ అని సోనియా గాంధీ రాహుల్ గాంధీ కుటుంబానికి త్యాగాల చరిత్ర అని అన్నారు ఆ కుటుంబం త్యాగాలు చేసిన సమయంలో మోడీ అమిత్ షా కేసీఆర్ లాంటి వాళ్లంతా ఎక్కడున్నారని ప్రశ్నించారు ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకుండా ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ఇలా కుటుంబాన్నిది ఒక చరిత్రని పేర్కొన్నారు ఆరోజు ప్రతిపక్ష నేతగా ఉన్న వాజ్పాయ్ సైతం ఇందిరా గాంధీని పొగిడారని కొనియాడారు.

# వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్

కొమురవెల్లి అక్టోబర్ 31,(మనం న్యూస్) ట మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఈరోజు రాంసాగర్ గ్రామంలో పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు అనేక పెట్టుబడులు పెట్టి పంటలు కో తుకు వచ్చే సమయంలో అకాల వర్షాలు పడడం వలన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వేసిన పంటలు మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు వేసిన పంటలు ప్రధానంగా వరి మరియు పత్తి పంటలు బాగా దెబ్బ తిన్నాయని కల్లాలలో పోసిన వడ్లు నాని రైతులకు తీవ్ర నష్టం కలిగించినయని ఆయన ఆ వేదన వ్యక్తం చేశారు ప్రధానంగా మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ అధికారుల ద్వారా నష్టపోయిన పంటలను సర్వే చేయించి ఎకరాకు పత్తికి 50 వేల రూపాయలు చొప్పున వరికి 40 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని తడిసిన ధాన్యాన్ని మరియు పత్తిని ఎటువంటి కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతులు ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాడూరి నరేష్ అక్కేనపల్లి సంజీవ రెడ్డి తాడూరి అనిల్ కుమార్ చింతల ఇంద్రుడు తాడూరి ప్రవీణ్ పాకనాటి బలు తదితరులు పాల్గొన్నారు






# 2కే రన్ ను ప్రారంభించిన సిఐ హనుమంతు

ఝరాసంగం మనం న్యూస్ అక్టోబర్ 31 : ఝరాసంగం మండల కేంద్రమైన స్థానిక పోలీస్ ష్టషన్ భారతదేశ మొదటి ఉప ప్రధాని ఉక్కుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా . రన్ ను శుక్రవారం ఉదయం సీఐ జక్కుల హనుమంతు ఆయన మాట్లాడుతూ భారతదేశ ఐక్యతకు ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్యానంతరం అనేక దేశీయ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి పటేల్ అని కొనియాడారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# జాతీయ ఐక్యతకు నిదర్శనంగా 2ఖ రన్

సదాశివపేట అక్టోబర్ 31 మనం న్యూస్ : సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుపుకునే ఏక్తా దివస్" నేషనల్ యూనిటీ డే సందర్భంగా 2k రన్ జెండా ఊపి సదాశివపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రారంభించారు సదాశివపేట పట్టణంలో గాంధీచౌక్ మీదుగా నిర్వహించారు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం మాట్లాడుతూ దేశ సమైక్యత, ఐక్యత, సోదరభావం పట్ల ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు, త్యాగాలు మన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన కృషి వల్లనే భారతదేశం ఒక ఏకైక దేశంగా ఆవిర్భవించిందని, ఆయన చూపిన మార్గంలో నడుస్తేనే నిజమైన జాతీయ ఐక్యత సాధ్యమవుతుందని చెప్పారు. ఏక్తా దివస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, పరస్పర గౌరవభావం పెంపొందించడం సదాశివపేట పోలీస్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో సదాశివ పేట టౌన్ ఎస్ఐలు, ఏ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ మహిళా కానిస్టేబుల్స్ హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### సమీకృత కార్యాలయ భవనం ప్రారంభం

### రూ.2 కోట్లతో ఆధునిక వసతులతో భవనం




రామచంద్రపురం, అక్టోబర్ 31(మనం న్యూస్): ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో రెండు కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సమీకృత కార్యాలయ భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆదిత్రి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థల సౌజన్యంతో భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో భాగంగా నీటిపారుదల, గ్రామీణ నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, అంగన్వాడి భాగాలకు చెందిన నియోజకవర్గ స్థాయి కార్యాలయాలు అన్నింటిని ఒకే భవనంలో కార్యకలాపాలు నిర్వహించేలా భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలోని ప్రభుత్వ విభాగాలన్నింటికీ శాశ్వత ప్రాతిపదికన ఆధునిక వసతులతో భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందించిన ఆదిత్రి యాజమాన్యం నాగేశ్వర రావు, సురేష్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, ఆదిత్రి కన్స్ట్రక్షన్స్ ఎండి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బండి శంకర్, పరమేష్ యాదవ్, అధికారులు భీం, సురేష్, శ్రీనివాస్, యాదగిరి, రంగారావు, జయరాం నాయక్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్



ఝురాసంగం, మనం న్యూస్అక్టోబర్ 31: ఝరసంగం మండల కేంద్రంలోఎడ కులపల్లి జరిగిన వివిధ శుభకార్యలు,మరియు వివాహ శుభకార్యాల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ శేట్కర్, కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, TSMSIDC మాజీ చైర్మేన్ తన్వీర్ భాయ్, మాజీ ఎంపీటీసీ శంకర్ పాటిల్ నాయకులు మల్లన్న పాటిల్,భాస్కర్ రెడ్డి, సంగ్రామ్ పాటిల్ విష్ణువర్ధన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ



రామచంద్రపురం, అక్టోబర్ 31(మనం న్యూస్): స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వవర్ధంతి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షుడు, పటాన్ చెరు పట్టణ అధ్యక్షుడు కోల్కురి నరసింహారెడ్డి మాట్లాడుతూ..ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి ఘనత స్వర్గీయ ఇందిరా గాంధీదే అని చెప్పారు. మెదక్ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి గెలిచిన ఇందిరా గాంధీ ప్రధాని పీఠాన్ని అవరోధించారని తెలిపారు. దీంతో సంగారెడ్డి, పటాన్ చెరు, జహీరాబాద్ నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఏర్పాటై ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగాలు లభించాయని చెప్పారు. గరీబి హటావో నినాదంతో దేశంలోని పేద ప్రజల ఆకలి తీర్చిన ఘనత ఇందిరా గాంధీకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, ఐఎన్టీయూసీ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ సురేష్, రాజు, శ్రీధర్, అక్షిత్ పాల్గొన్నారు.



## వధూ వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి చంద్రశేఖర్

జహీరాబాద్, అక్టోబరు 31 మనం న్యూస్ : జహీరాబాద్ పట్టణంలోని పస్తాపుర్ గ్రామంలోని ఎస్వీ ఫంక్షన్ హాలులో శుక్రవారం నాడు జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంజీ హుగ్గేల్లి రాములు సోదరుడు ఎంజి అంజన్న యాదవ్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కండెం నర్సిములు, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఖాజా మియా, శాంసన్, జమీల్, ముర్జల్, గౌసోద్దీన్, రాజ్ కుమార్, మోహన్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోను సన్మానించిన నాయకులు

అల్లాదుర్గం, మనం న్యూస్ ( అక్టోబర్ 31) : మండల నూతన ఎంపీడీవో గా చార్జి తీసుకున్న ప్రశాంత్ రెడ్డి ని శుక్రవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విస్లావత్ గోపాల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఎంపీడీవోను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పటోళ్ల కృష్ణారెడ్డి, మహమ్మద్ రియాజ్, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మార్క రాములు, విస్లావత్ విజయ్ విస్లావత్ విజయ్, నరేష్ వర్మ రఘుపతి, దేవసత్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



## అల్లాదుర్గంలో జాతీయ ఐక్యత దివాస్

అల్లాదుర్గంలిమనం న్యూస్ ( అక్టోబర్ 31) : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దివాస్ ను పురస్కరించుకొని, కళాశాల విద్యార్థులు ,యువకులతో ఏక్తా ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల నుండి బస్టాండ్ గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఒకటే జాతి ఒకటే దేశం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పుల్కల్ లో వల్లభాయ్ పటేల్ జయంతి

పుల్కల్ అక్టోబర్ 31 (మనం న్యూస్) మండల కేంద్రంలో మోడల్ స్కూల్ విద్యార్థులతో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ వ్యక్త దివాస్ కార్యక్రమం నిర్వహించారు భారత ఉక్కు మనిషి దేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై విశ్వజన్ ప్రధానోపాధ్యాయుడు కళ్యాణ్ చక్రవర్తి పిడి సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నూతన లేబరు పాలసీని రద్దు చేయాలి**

**డిసెంబరు 7న మెదక్ లో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనండి**




జహీరాబాద్ అక్టోబరు 31 మనం న్యూస్: కార్మిక పోరాటాల సారధి నిరంతరం కార్మికుల కోసం కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారానికి కనీస వేతనాల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభలు డిసెంబరు 7వ తేది నుంచి 9వ తేది వరకు మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ పిలుపునిచ్చారు. ఈ సభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జహీరాబాద్ పట్టణంలోని ఎన్జీఓ కాలనీ శ్రామిక్ భవన్ లో నిర్వహించిన కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతూ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న సిఐటియు గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు పోరాటాలను నిర్దేశించుకోవడానికి ఈ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని, రాష్ట్ర మహాసభల సందర్భంగా డిసెంబరు 7న మెదక్ పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబరు పాలసీని రద్దు చేయాలని ఈ నూతన పాలసీతో కార్మిక హక్కులు పూర్తిగా రద్దవుతాయని, కార్మిక హక్కులను పూర్తిస్థాయిలో పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేయడం సరైనది కాదని తక్షణమే నూతన లేబరు పాలసీని రద్దు చేయాలని డిమాండు చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. సిఐటియు నాయకులతో పాటు ఈ సమావేశం లో పలువురు నాయకులు రాజేందర్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, అనంతయ్య, శేఖర్, రాజు, లాలప్ప, ప్రశాంత్, మల్లప్ప, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్ జేఎన్టీయూలో విద్యార్థి ఆత్మహత్య



చౌటకూర్ అక్టోబర్ 31 (మనం న్యూస్) : చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సం ఘటన శుక్రవారం జరిగింది. సూర్యాపేట జిల్లా మోతె మండలం సిరికొండ గ్రామ పంచాయతీ పెద్దరాజు గిరిజన తండాకు చెందిన బానోత్ మహేందర్ (20) జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ (ఏఐఎంఎల్) మూడో ఏడాది చదువుతున్నాడు. శుక్రవారం మద్యాహ్నం తోటి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, తాను ఉ ంటున్న మానేరు బ్లాక్లో 304 గదికి వెళ్లాడు. ఇతర విద్యార్థులందరూ తరగతి గదులకు వెళ్లగా, మహేందర్ మాత్రం వసతి గృహం గదికి వెళ్లి తలుపులు మూసేని టవల్తో ఫ్యాన్కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తమతో కలిసి భోజనం చేసిన మహేందర్ ఎంతకు క్లాస్కు రాకపోవడంతో మిగితా విద్యార్థులు 304 గదికి వెళ్లి పరిశీలించారు. తలుపులు మూసి ఉండటాన్ని గమనించి పగులగొట్టారు. అప్పటికే ఫ్యాన్కు మహేందర్ వేలాడుతూ కనిపించాడు. ఈ విషయాన్ని విద్యార్థులు వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథరాజుకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం మహేందరన్ను జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఆత్యహత్యకు గల కారణాలేమై ఉంటాయని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆర్టీవో, డీఎస్పీ

సుల్తాన్ పూర్ జేఎస్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను అందోలు, జోగిపేట ఆర్డీవో పాండు, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య సందర్శించారు. విద్యార్ధి మహేందర్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన మానేర్ బాల్ 304 గదిలోకి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా, సంఘటన స్థలాన్ని క్లూస్ టీం సభ్యులు పరిశీలించి ఆధారాలు సేకరించింది. సంఘటన విషయం తెలుసుకున్న జోగిపేట సీఐ అనిల్ కుమార్ , ఎస్సై విశ్వజన్ తహసీల్దార్ నామాల కిష్టయ్య గిర్ధవార్ ప్రమోద కుమార్ వసతి గృహన్ని పరిశీలించారు. మృతదేహనికి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పోస్టుమార్థం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి తండ్రి చిన్నేశ్వర్రావు ఫిర్యాదు మేరకు పుల్కల్ ఎస్ విశ్వజన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఉచితంగా గ్యాస్ కనెక్షను అందించాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్**



జహీరాబాద్ అక్టోబరు 31 మనం న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద భోజనాలు వండి, వడ్డించి పెడుతున్న కార్మికులకు కనీసం ప్రతి నెల వేతనాలు బిల్లులు కూడా చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, ఉచితంగా గ్యాస్ కనెక్షను అందించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండు చేశారు. శు క్రవారంనాడు జహీరాబాద్ ఎంఇఓ ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. మహిపాల్ మాట్లాడుతూ ఈ పథకంలో పేద మహిళలు మాత్రమే పనిచేస్తారని, సరుకులు తేవడానికి కార్మికులు తమ బంగారం వస్తువులను సైతం కుదువ పెట్టి పనులు చేస్తున్నారనీ అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం కనికరం లేకుండా పోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికే రెండు నెలలుగా బిల్లులు వేతనాలు పెండింగ్ లో ఉ ండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇచ్చే మూడు వేల వేతనం కూడా ప్రతినెలా ఇవ్వకపోవడం ఇదేం దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సావిత్రమ్మ, లక్ష్మమ్మ, కిష్టమ్మ, సుగుణమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.




# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డి**



జహీరాబాద్ అక్టోబరు 31 మనం న్యూస్: వివిధ మాధ్యమాల ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నట్లు జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మీ ప్రేమ, అభిమానాన్ని వ్యక్తం చేసిన నా సోదర సమానులైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. వెలకట్టలేనివి మీ ప్రేమాభిమానాలు మరిచి పోలేనివి మీ ఆప్యాయతలుమీ ఆశీర్వాదాలే నా బలం,ప్రజా సేవలోనే తన జీవితాన్ని అంకితం చేస్తామని పేర్కొన్నారు.